

# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం | 29 నవంబర్ 2023 | పేజీలు: 7


## మాల్లో మంచి వ్యక్తిని గుడ్డిగా మార్చిన అధికారుల నిర్వాహకం

- తప్పుల తడకగా ఓటర్ జాబితా
- నిర్లక్ష్యం నీడలో ఎన్నికల అధికారులు



**చింతపల్లి నవంబర్ 28(మనం న్యూస్):** ఎన్నికల అధికారుల నిర్లక్ష్యం కారణంగా... మండలంలో ఓటర్ జాబితా తప్పుల తడకగా మారింది. నల్గొండ జిల్లా చింతపల్లి మండలం గొడకొండ్ల గ్రామ పంచాయతీలోని వెంకటేశ్వరనగర్ (మాల్) పట్టణానికి చెందిన దండేటి రాజేష్ కి బి ఎల్ ఓ లు ఓటర్ జాబితా లిస్టులో పొరపాటు జరిగింది. కళ్ళు లేని వారికి ఇచ్చే ధ్రువపత్రాలను రాజేష్ కి అందించారు. సంబంధిత శాఖ అధికారుల క్షేత్రస్థాయిలో ఓటర్ జాబిల పరిశీలించకుండా ఓటర్స్ స్లిప్పులు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. దీంతో పాటు చింతపల్లి మండలం లో పలు గ్రామాలలో జాబితాలో స్థానికంగా ఉండే పేర్లు నమోదు చేయకపోవడం ద్వారా ఆందోళనలో మునిగి పోయారు. ఎన్నికల కమిషన్ అధికారులు ఓటర్ జాబితాను పరిశీలించాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ అధికారులు పట్టించుకోవడం సామాన్య ప్రజలకు శాపంగా తయారయింది.

# ప్రశాంత వాతావరణంలో ఓటు వేసేందుకు సర్వం సిద్ధం




**భువనగిరి, నవంబర్ 28 (మనం న్యూస్):** ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కె.జెండగే తెలిపారు. మంగళవారం నాడు ఆయన డిప్యూటీ పోలీసు కమిషనర్ రాజేశ్ చంద్రతో కలిసి అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్, కౌంటింగ్ ఏర్పాట్లపై ఆయన విలేకరులతో సమావేశమై మాట్లాడుతూ ఈనెల 30 వ తేదీన ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించబడుతుందని, ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఎపిక్ కార్డుల పంపిణీ ఈరోజుతో పూర్తి అవుతుందని, ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్స్ ఓటరు సౌకర్యం కోసం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఓటు వేసేందుకు వచ్చే వారు తమ వెంట 13 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి తమ వెంట తెచ్చుకోవాలని సూచించారు. పోలింగ్ సిబ్బందికి రెండవ విడుత శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, రేపు ఉదయం పోలింగ్ సిబ్బంది అందరూ సంబంధిత డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో రిపోర్టు చేస్తారని తెలిపారు. భువనగిరి నియోజక వర్గానికి సంబంధించి ఆరోరా ఇంజనీరింగ్ కాలేజీలో, ఆలేరు సంబంధించి ఇండోర్ స్టేడియంలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్కాస్టింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. పోలింగుకు 72 గంటల ముందు నిఘాను పకడ్బందీగా చేపట్టినట్లు తెలిపారు. 48 గంటల ముందు సైలెన్స్ పీరియడ్ సందర్భంగా ఈరోజు సాయంత్రం 5 గంటల నుండి పోలింగ్ రోజు పోలింగ్ పూర్తి అయ్యేంత వరకు వర్తిస్తుందని, 144 సెక్షన్ ఈరోజు సాయంత్రం నుండి వర్తిస్తుందని తెలిపారు. వార్తా పత్రికలలో అభ్యంతకర, తప్పుదోవ పట్టించే ప్రకటనల పట్ల ఎలాంటి అవాంఛనీయ **మిగతా 2లో...**

# అభివృద్ధి సంక్షేమమే ఎజెండా

- అమాయకులను కేసుల పాలు చేసిన పాలన ఆర్డిఆర్ది
- కారుగుర్తుకు ఓటు వేస్తే వెలుగు..... హస్తానికి వేస్తే చీకట్లు
- కనీసం మూసి గేటును రిపేరు చేయాలనే సోయిలేని దామోదర్రెడ్డి
- పేటను టూరిజం హబ్గా తీర్చిదిద్దుతా
- పేదల కడుపు చూసే నాయకుడు కేసీఆర్
- ఎన్నికల ప్రచార సభలో మంత్రి జగదీష్రెడ్డి





**సూర్యాపేట నవంబర్ 28 మనం ప్రతినిధిః** అభివృద్ధి పేదల సంక్షేమమే బిఆర్ఎస్ పార్టీ ఎజెండా అని మంత్రి గుంటకండ్ల జగదీష్రెడ్డి అన్నారు. మంగళవారం ఎన్నికల చివరి రోజు ప్రచారంలో భాగంగా సూర్యాపేట మండల పరిధిలోని యండ్ల పల్లి, పిల్లలమర్రి, టేకుమట్ల, హనుమాన్ తండా, బీబిగుడెం, దురాజ్పల్లి, దాసాయి గుడెం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ....బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే ప్రజల జీవితాలలో వెలుగులు వస్తాయని, అదే ఓటు కాంగ్రెస్కు వేస్తే చీకట్లు కమ్ముతాయ న్నారు. 5 ఏండ్ల దామోదర్రెడ్డి పాలన లో సూర్యాపేట ఆగమైన విషయాన్ని ప్రజలు ఇంకా మర్చిపోలేదని, ఆరు సార్లు అవకాశం ఇస్తే పను చేయనోడు ఇప్పుడు చేస్తాడా అని ఎద్దేవా చేశారు. అత్త కోడళ్ల మద్య పంచాయితీ పెట్టిన పాపం హస్తం పార్టీదేన ని, మూసి గేటుకు రంధ్రం పడి నీరు వృధాగా పోయి, పోలాలు ఎండి పోతుంటే కనీసం రిపేరు చేయించాలనే సోయి ఆనాడు దామోదర్ రెడ్డికి లేదని, విమర్శించారు. 2014లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే మూసి గేట్లను రిపేరు చేసి వరుసగా 18 పంటలకు సాగు నీరు అందించామని అన్నారు. మూసిపై చెక్ డ్యామ్ నిర్మాణం, మత్స్యకారులకు వరంగా మారిందని అన్నారు. పేదల కడుపు చూసే నాయకుడు సిఎం కేసిఆర్ అని,

**మిగతా 2లో...**

## తెలంగాణ రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి

- ఆలోచన చేసి మీ అమూల్యమైన ఓటుని వేయండి
- శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**నల్గొండ -నవంబర్ 27 (మనం న్యూస్):** ఓటు ఆలోచించి వేయాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కోరారు. ఓటు హక్కు ప్రాధాన్యత గురించి ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి రాష్ట్ర పాలనలో ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నామో యాది చేసుకోండి. తెలంగాణ రాష్ట్రం రాకముందు ఎలాంటి పరిస్థితిలు ఉండేవి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఎంత అభివృద్ధి చెందాము అనేది గ్రహించండి. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచింది. అన్ని వర్గాల ప్రజలు కేసీఆర్ గారి పాలనలో ఎంతో సంతోషంగా ఉన్నారు. రైతులకు రైతు బంధు ,రైతు బీమా ,ఉచిత కరెంట్ ఇచ్చి రైతులను రారాజులుగా మార్చారు. ప్రతిపక్ష పార్టీ నాయకులకు అధికారంలోకి రావాలనే యావ తప్ప ,ఎలాంటి విజన్ లేదు. గొప్ప విజన్ ఉన్న నాయకుడు కేసీఆర్ గారు మాత్రమే . మళ్ళీ ఆయన నాయకత్వాన్ని బలపరచాలని కోరుతున్నాను. కాంగ్రెస్ ,బిజెపి నేతలు ఇచ్చే ఆచరణ సాధ్యం కాని హామీలను అస్సలు నమ్మవద్దు. గత పది సంవత్సరాలలో బి ఆర్ యస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాలను చూసి బి ఆర్ యస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి. మళ్ళీ కారు గుర్తుకు ఓటు వేసి తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడండి.

# తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావాలి

- అభివృద్ధి పేరుతో కమీషన్లు దండుకున్న కేసీఆర్ కుటుంబం
- కేంద్ర సహాయ మంత్రి శోభా కరంద్లాజే



**నల్లగొండ నవంబర్ 28(మనం ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రంలో బీజేపీని అధికారం లోకి తీసుకురావాలని కేంద్రమంత్రి శోభా కరంద్లాజే కోరారు. మంగళవారం నల్గొండ పట్టణంలోని 11వ వార్డు అర్బన్కాలనీతో పాటు వివిధ ప్రాంతాలలో నిర్వహించిన బిజెపి ఎన్నికల ప్రచారంలో బీజేపీ అభ్యర్థి మాదగాని శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు అమలు కాని హామీలు ఇచ్చిన సీఎం కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. దేశవ్యాప్తంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఎంతో మందికి కేంద్ర ప్రభుత్వం ఆసరగా నిలిచిందని, అన్ని రంగాల అభివృద్ధే ధ్యేయంగా బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన పథకాలను తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించిందని, ప్రజలు ఉపయోగ పడే పథకాలను తెలంగాణ ప్రజలకు చేరవేడంలోరాష్ట్రం పూర్తిగా విఫలమైందన్నారు. కేంద్రం నిధులతోనే తెలంగాణలోని పల్లెలు, మునిసిపాలిటీలలో హరితహారం, గ్రామ పంచాయతీల అభివృద్ధి, పార్కుల ఆధునీకరణ, రోడ్ల విస్తరణతో పాటు అనేక అభివృద్ధి పనులు జరిగాయన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రం వేల కోట్ల నిధులు విడుదల చేసిందన్నారు. కేంద్ర **మిగతా 2లో...**

# బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ సిద్ధాంతాలు దోచుకోవడమే

– మల్లు లక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి

– సీపీఎం పోలీట్ బ్యూరో సభ్యురాలు బృంధాకారత్



**హుజూర్నగర్, నవంబర్ 28, మనంన్యూస్ః** హుజూర్నగర్ నియోజకవర్గ సీపీఎం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మిని గెలిపించాలని హుజూర్నగర్లో మంగళవారం రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షోలో ముఖ్యఅతిథిగా సీపీఎం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యురాలు బృంధాకారత్ పాల్గొని మాట్లాడుతూ..... ఎన్నికలు వచ్చాయంటే వానకాలంలో కప్పల్లా పూటకో పార్టీ మారుతున్నారని ఎర్రజెండా పట్టుకున్న కార్యకర్తలు నికార్సుగా ఉంటారన్నారు. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు 5సంవత్సరాలకు ఒక సారి వచ్చే ఎన్నికల్లో అధిక మొత్తంలో డబ్బులు ఖర్చు చేసి గెలువాలని చూస్తున్నారన్నారు. ఇతర పార్టీల మాయాజాలాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఎర్రజెండా సిద్ధాంతం కోసం పేదల కోసం పనిచేస్తుందన్నారు. పార్టీ పోటీ చేసింది వ్యక్తుల కోసం పార్టీ కోసం కాదని ప్రజల కోసమే పోటీ చేస్తున్నామన్నారు.. నిరంతరం ప్రజల పక్షాన ఎర్రజెండా పోరాడుతుందన్నారు. కాంగ్రెస్ ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ కుమార్రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సైదిరెడ్డి హుజూర్నగర్ నియోజకవర్గానికి చేసింది **మిగతా 2లో...**

## అభివృద్ధి సంక్షేమమే ఎజెండా

(మొదటి పేజి తరువాయి)

కరెంట్‌తో రైతుల జీవితాలు కాంగ్రెస్ హయంలో ఆగమయ్యాయని గుర్తుచేశారు. పిల్లలమర్రి, ఉండ్రుగొండ, లింగమంతుల స్వామి గుట్టలు, మూసి ప్రాజెక్ట్‌ల సమూహంతో పేటను టూరిస్టు హబ్‌గా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. మూసి ప్రాజెక్ట్‌లో బోట్ హౌజ్‌లా నిర్మాణంతో నూతన శోభను తెచ్చి పర్యాటక కేంద్రంగా మార్చానని తెలిపారు. యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా రాబోయే పాలన ఉంటుందని అన్నారు. స్వచ్ఛమైన త్రాగునీరు, కడుపు నిండా తిండి, 24 గం. కరెంట్, సుందరమైన రహదారులు, ఇలా ప్రజలకు ఇచ్చిన హామీలన్ని నేరవేర్చానని, మళ్లి ఆశీర్వదిస్తే వెయ్యి ఎకరల్లో, డ్రైపోర్టు, ఇండస్ట్రియల్ పార్క్, ఐటి హబ్‌లను విస్తరించి 20 వేలకు పైగా యువతి యువకులకు ఉపాధి కల్పిస్తానని తెలిపారు. మహిళలకు రూ. 2000 పెన్షన్, కేసిఆర్ బీమా రూ. 5 లక్షలు, గ్యాస్ సిలిండర్ రూ. 400, రేషన్ ద్వారా సన్న బియ్యం, ఇల్లులేని ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్‌రూమ్‌లు, ఆసర పెన్షన్ పెంపు, మహిళా సమాఖ్యలకు సొంత ఇంటి నిర్మాణాలు, అగ్రకులాల గురుకులాలతో పాటు రైతు బంధును రూ. 16వేలు చేసి వీటిని వంద శాతం అమలు చేస్తామని హామిఇచ్చారు.

**దమ్ముంటే కాంగ్రెస్ నేతలు ఎన్నికల కమీషన్‌కు బాండ్ పేపర్ రాసి ఇవ్వాలి**

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారేంటిలపై నమ్మకం లేక 42 పేజిలా గ్యారేంటిని తెరమీదకు తెచ్చారని, దానిని కూడా ప్రజలు నమ్మే పరిస్థిలో లేరని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ప్రచారంలో భాగంగా విలేకరులతో మాట్లాడుతూ.... కర్నాటక రైతులకు బాండ్ పేపర్ రాసి ఇచ్చి పత్తాలేకుండా పోయిన చరిత్ర కాంగ్రెస్‌ది అని అన్నారు. తెలంగాణలో కూడా అదే తరహాలో పారిపోవడం ఖాయమని అన్నారు. కేసిఆర్ నోటి మాటే గ్యారేంటి అని తెలిపారు.

## బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ సిద్దాంతాలు దోచుకోవడమే

(మొదటి పేజి తరువాయి)

ఏమిలేదన్నారు. ప్రజాస్వామ్యం, ధనస్వామ్యం, మధ్య జరుగుతున్న ఈ ఎన్నికలలో ప్రతి ఓటర్ ఆలోచించాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికలలో మల్లు స్వరాజ్యం వారసురాలు మల్లు లక్ష్మీ సీపీఎం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని ఆమెకు ఓటేసి గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మీ, సీపీఎం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున్‌రెడ్డి, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నాగారపు పాండు, పారెపల్లి శేఖర్‌రావు, పల్లా వెంకట్‌రెడ్డి,దుగ్గి బ్రహ్మం, చిన్నం వీరమల్లు, శీలం శ్రీను, రేపాకుల మురళి, పాశం వెంకటనారాయణ,శీలం సాంభయ్య, పోషనబోయిన హుస్సేన్, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావాలి

(మొదటి పేజి తరువాయి)

ప్రభుత్వం ప్రజలకు, రైతులకు, యువతకు, మహిళలకు, విద్యార్థులకు ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకొచ్చిందన్నారు. తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం, సీఎం అభివృద్ధి పేరుతో కమిషన్ల పేరుతో దండుకున్నారని ఆరోపించారు. ఈనెల 30వ తేదీన జరిగే ఎన్నికలలో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. తెలంగాణలో బీజేపీని అభివృద్ధి తీసుకురావాలని, నరేంద్రమోడీ నాయకత్వంలో తెలంగాణను అభివృద్ధి పథంలో తీసుకెళ్తామన్నారు. నల్గొండ బిజెపి అసెంబ్లీ అభ్యర్థి మాదగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఈనెల 30 ఏదైనా జరిగే ఎన్నికలు తెలంగాణ భవిష్యత్తును నిర్దేశించే ఎన్నికలను ప్రజలంతా ఆలోచించి విజ్ఞతతో ఓటు వేయాలని కోరారు. స్థానికేతరులైన కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కంచర్ల భూపాల్ రెడ్డి నల్గొండ నియోజకవర్గాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయలేదని, నల్గొండపై వారికి ప్రేమ లేదన్నారు. మున్సిపాలిటీతో పాటు, నల్గొండ, కనగల్, తిప్పర్తి మండలాలలో ప్రజల నుంచి అపూర్వమైన స్పందన వచ్చిందని, బీసీ బిడ్డగా బీజేపీ అవకాశం కల్పించిందని, ప్రతి ఒక్కరూ కమలం పువ్వుకు ఓటేసి గెలిపించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బండారు ప్రసాద్, డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, పొతేపాక సాంబయ్య, పట్టణ అధ్యక్షులు కంకణాల నాగిరెడ్డి, శక్తి కేంద్ర ఇన్చార్జి ఏరుకొండ హరి, భూత అధ్యక్షులు సోమగుని దినేష్ గౌడ్ అనిమల్ యాదగిరి కంకణాల ఆదిరెడ్డి, కౌన్సిలర్లు బొజ్జ నాగరాజు, దాసరి సాయి, పెరిక ముని కుమార్, దాసరి ప్రశాంత్ వరికుప్పల సాయి మల్లేష్ ఉపేందర్ రెడ్డి తదితరులున్నారు.

# ప్రజలు మావెంటే ఉన్నారు

**తిరుమలగిరి, నవంబర్28(మనం న్యూస్):** తుంగతుర్తి నియోజకవర్గం ప్రజలు మా వెంటే ఉన్నారని చేసిన అభివృద్ధిని చూసి ఓట్లు వేస్తారని తుంగతుర్తి ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటి కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆనంతరం తెలంగాణ చౌరస్తాలో మాట్లాడుతూ 2014 ముందు తుంగతుర్తి నియోజకవర్గ కక్షలు కారుణ్యాలు, కోట్లాటలతో పోలీస్ స్టేషన్ల చుట్టూ జైలు చుట్టు తిరిగేవారని ప్రజలు ఆశీర్వదించి తనను గెలిపించిన తర్వాత ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవిస్తున్నారని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను తుంగతుర్తి ప్రాంతానికి ఆరు మండలాలకు తీసుకొచ్చామని 95వేల ఎకరాలకు నీరు



అందుతుందని చెప్పారు. పేదింటి ఆడబిడ్డకు కళ్యాణలక్ష్మి పథకం, రైతులకు పంట పెట్టుబడితో పాటు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. నియోజకవర్గంలో49393 మందికి పింఛన్లు అందిస్తున్నామని చెప్పారు. కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అయిన్లయితే విడుతల వారీగా పింఛన్లు రూ. 5వేల వరకు పెంచుతామని చెప్పారు. మూడోసారి అదరించి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ వాళ్లు ఎన్నికలు వచ్చినప్పుడు నియోజకవర్గం వస్తారని చెప్పారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ నెమరుగొమ్ముల స్నేహలత, జడ్పీటీసీ దూపటి అంజలి, టీర్ఎస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు ఎస్. రఘునందన్‌రెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ పాలెపు చంద్రశేఖర్, మున్సిపాలిటి చైర్‌పర్సన్ పోతరాజు రజినిరాజశేఖర్, మార్కెట్ చైర్మన్ కొమ్మినేని స్రవంతి, కార్యదర్శి మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ పార్టీనే

**సూర్యాపేట నవంబర్ 28 మనం ప్రతినిధి:** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీనేనని ఆ పార్టీ జమ్ము కాశ్మీర్ రాష్ట్ర అధ్యక్షుడు, కర్నాటక ఎమ్మెల్యే కొనప్పరెడ్డిలు అన్నారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గత తొమ్మిదిన్నర ఏండ్లుగా ప్రజలు అవినీతి బిఆర్ఎస్ ప్రభుత్వం చేసే ఆకృత్యాలను చూస్తు ఒపికతో ఉన్నారని, ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ఓడించి తీరుతారని అన్నారు. అక్రమాలు చేస్తు ఆస్తులను కూడబెట్టుకుంటు పేదల సంక్షేమాన్ని మరిచిపోయారని పేర్కోన్నారు. రాష్ట్ర ప్రజలు వివేకవంతులని సిఎం కేసిఆర్ చెప్పే బూటకపు మాటలను నమ్మే పరిస్థిలో లేరన్నారు. ఇంత కాలం అధికారంలో ఉండి ఎన్నికలు కావడంతో గ్యాస్ ధరను తగ్గిస్తామంటు హామి ఇవ్వడమేంటని ప్రశ్నించారు. అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూమ్‌లను ఇవ్వలేదని అన్నారు. పథకాలు అన్ని ఆ పార్టీ నాయకులు, వారి బంధువులకు మాత్రమే చెందాయని అన్నారు. నియోజకవర్గంలో ఏ వాడకు వెళ్లిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి గెలుపు ఖాయమని చెబుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు అబుబాకర్ సిద్ధిక్, జహీర్, తన్వీర్, సలీం, చకిలం రాజేశ్వర్రావు తదితరులు పాల్గోన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఓటు వేసేందుకు సర్వం సిద్ధం

(మొదటి పేజి తరువాయి)

సంఘటనలు జరుగకుండా చూసేందుకు గాను, ప్రకటనల ముందస్తు ధృవీకరణ ప్రక్రియను సులభతరం చేయడానికి వీలుగా అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులు కలెక్టరేటులో ఏర్పాటు చేయబడిన ఎం.సి.ఎం.సి. కమిటీ ద్వారా అనుమతి పొందాలని తెలిపారు. ఎగ్జిట్ పోల్స్ పై నిషేధం ఉందని తెలిపారు. డిసెంబరు 3 వ తేదీన భువనగిరి పట్టణంలోని ఆరోరా ఇంజనీరింగ్ కాలేజీలో కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేష్ చంద్ర పోలీసు బందోబస్తు వివరిస్తూ ఈ రోజు సాయంత్రం 5 గంటల నుండి లిక్కర్ అమ్మకాలపై నిషేధం ఉందని, అలాగే ఎలాంటి ప్రచార కార్యక్రమాలు చేయరాదని, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినట్లయితే సివిజిల్, 1950 ద్వారా ఫిర్యాదులు చేయాలని, పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. బందోబస్తు సంబంధించి అన్ని టీములు యాక్టివ్ గా ఉన్నాయని, ప్రతి పోలింగ్ కేంద్రంలో క్విక్ రెస్పాన్స్ టీము పనిచేస్తుందని, ఐదు అంచెల భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి పోలింగ్ కేంద్రంలో వీడియోగ్రఫీ చేయడం జరుగుతుందని, పోలింగ్ కేంద్రం వంద మీటర్ల పరిధిలో, 200 మీటర్ల పరిధిలో నిబంధనల ప్రకారం భద్రతా చర్యలు ఉంటాయని, ఇప్పటి వరకు 11 కోట్ల 73 లక్షల విలువ గల లిక్కర్, నగదు, గంజాయి, బహుమతులకు సంబంధించినవి జప్తు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు 1291 మందిని బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారు. ఇవిఎం యంత్రాలు కౌంటింగ్ తరువాత గోదాముకు వెళ్లేంత వరకు వంద శాతం పూర్తి బందోబస్తు ఉంటుందని తెలిపారు. 9 అబ్జర్వేషన్ టీములు మఫ్టీలో పని చేస్తున్నాయని, జిల్లాలోని మొత్తం 812 పోలింగ్ కేంద్రాలలో సెక్యూరిటీ ప్లాన్ నిబంధనల ప్రకారం నిర్వహిస్తున్నామని,అన్ని రాజకీయ పార్టీల వారు ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా పాటించి సహకరించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా అదనపు రెవిన్యూ కలెక్టరు ఏ.భాస్కరరావు పాల్గొన్నారు.

## బహుజన రాజ్యం తెచ్చేందుకు ఎన్ని నిర్భందాలనైనా ఎదుర్కోంటాం

**సూర్యాపేట నవంబర్ 28 మనం ప్రతినిధి:** అధికారాన్ని అడ్డం పెట్టుకుని మంత్రి జగదీష్‌రెడ్డి అక్రమ దాడులకు దిగుతున్నాడని బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ ఆరోపించారు. మంగళవారం ఆ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ...... నియోజకవర్గంలో బిసి బిడ్డనైన తన గెలుపు ఖాయమని తెలిసి భయంతో మంత్రి అనుచరులతో హత్య యత్నం చేయించాడని, ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని, అభివృద్ధి పేరుతో వేల కోట్లను సంపాదించి, ఆ అక్రమ సొమ్ముతో ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ఓట్లను కొనుగోలు చేసి గెలవాలని అనుకుంటున్నారని, సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు చైతన్యవంతులని తమ ఓట్లను అమ్ముకునే స్థితిలో లేరని తెలిపారు. ఓటమి భయంతోనే తనపై అసత్య ఆరోపణలకు దిగుతున్న బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు



తగిన బుద్ది చెప్పేరోజు దగ్గరలోనే ఉందన్నారు. బిఆర్ఎస్ పార్టీలో అగ్రకులాల ఆధిపత్యం నచ్చక బిఎస్పీలోకి చేరితే, వారిని బెదిరించి, ప్రలోభపెట్టి మంత్రి తనవైపుకు తిప్పుకుంటున్నాడని ఆరోపించారు. ఓటర్లంతా ఏకమై అత్యధిక మేజార్టీతో తనను గెలిపించాలని, అగ్రకులాలకు చెందిన వారిని తరిమివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గండూరి కృపాకర్, విజయ్‌కూమార్, మల్లయ్య, సైదులు, సర్పంచ్ మల్లయ్య తదితరులు పాల్గోన్నారు.

## తుంగతుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగురుతుంది




**తుంగతుర్తి, నవంబర్28(మనం న్యూస్):** తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురుతుందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామేలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సోనియా గాంధీ ఇచ్చిందని చెప్పారు. దళిత బంధులో అనేక అక్రమాలు జరిగాయని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగనే దళితుల సొమ్ము దళితులకు అందే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రైతుబంధు బడా వర్గాలకు ఇవ్వడం కోసమే పెట్టిందని చెప్పారు. బడుగు బలహీన వర్గాలు ఏకమై స్థానికేతరుని తరిమికొడదామని చెప్పారు. తాను టీఆర్ఎస్ పార్టీని ఊరురూ స్థాపించి నాయకులను, కార్యకర్తలను పోగు చేశానని చెప్పారు. ఉద్యమకారునికి పోగు చేశానని చెప్పారు. ఉద్యమకారులను పోగు చేశానని చెప్పారు. ఉద్యమకారునికి మోసం చేసి అన్నిచోట్ల అవమానాలు చేశారని కాంగ్రెన్ అదరించి ఉద్యమకారుని గుర్తించి టికెట్ ఇచ్చిందని చెప్పారు. ఆశీర్వదించి ప్రజలు గెలిపించాలని కోరారు. ల్యాండ్ సాండ్ మాఫియాను ఓడించి ఇంటికి పంపించాలని కోరారు. ఈకార్యక్రమంలో వై. నరేష్, ఎం అశోక్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, దుంపల కృష్ణారెడ్డి, యుగేందర్, జుమ్మిలాల్, వీరేష్, అంబేద్కర్, అమరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిలు రావులే పదవులు అనుభవిస్తున్నారు

**– జింకల కృష్ణ ముదిరాజ్ ఆరోపణలు**



**మనం న్యూస్ నాంపల్లి:** 60 శాతం ఉన్న బీసీలకు ప్రధాన పార్టీ బీఆర్ఎస్, కాంగ్రెస్ లు ముదిరాజులకు మొండి చెయ్యి చూపారని కేశపోయిన శంకర్ నల్గొండ జిల్లా మనముదిరాజ్ ఐక్యవేదిక అధ్యక్షుడు అన్నారు. మంగళవారం నాంపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.గత ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గంలో బీసీలకు మొండి చేయి చూపి రెడ్డి, రావులే పదవులు అనుభవిస్తున్నారని అన్నారు. ఒక బీసీ బిడ్డను బలపరిచి ముందుకు తీసుకెళ్లాలని నియోజకవర్గంలో లక్షకు పైగా బీసీ ఎస్సీ ఎస్టీ ఓట్లు ఉన్నా ఉన్న బీసీలను ఎదగనీయకుండా అణగదొక్కడం ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. మునుగోడు నియోజకవర్గ తెలంగాణ రాజ్యసమితి పార్టీ నుండి జింకల కృష్ణ ముదిరాజ్ బహుజన బిడ్డ గ్యాస్ సిలిండర్ గుర్తుపై ఓటు వేస్తే బీసీ బిడ్డను అసెంబ్లీకి పంపాలన్నారు. ఈ క్రమంలో తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి పాముల అశోక్ ముదిరాజ్ మాట్లాడుతూ ఓటు మనదే సీటు మనదే అనే నినాదంతో ఈ నియోజకవర్గంలో అత్యధికంగా 35 వేల కు పైగా ఓట్లు కలిగిన ముదిరాజు అభ్యర్థిని గెలిపించి అసెంబ్లీకి పంపాలన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి జింకల కృష్ణ ముదిరాజ్ మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ లపై ఓటు వేసి గెలిపిస్తే ప్రధాన సమస్యలైనా రోడ్లు, త్రాగునీరు, సాగునీరు విద్య, ఉద్యోగాల సదుపాయాలను కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాముల అశోక్ ముదిరాజ్ తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి, కేశపోయిన శంకర్ మనముదిరాజ్ జిల్లా ఐక్యవేదిక అధ్యక్షుడు, మేకల యాదగిరి ముదిరాజ్ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి, కుక్కల కృష్ణయ్య ముదిరాజ్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి, సిద్ధం వెంకన్న ముదిరాజ్ జిల్లా యువజన సంఘం అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ కుమార్ పూర్తి మద్దతు



**హాలియా నవంబర్ 28(మనం న్యూస్):** నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ కుమార్ గారి గెలుపు కొరకు ఈరోజు హాలియా పట్టణంలో మాజీ ఎంపీపీ ఏడుకొండలు గారి ఆధ్వర్యంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో నాగార్జునసాగర్ బడుగు బలహీన వర్గాల బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ కుమార్ గారి గెలుపుకై మాదిగ సామాజిక వర్గం పూర్తి మద్దతు తెలియజేస్తూ, ఎమ్మెల్యే అభ్యర్థి భగత్ కుమార్ గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో.. జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, నిడమనూరు సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోలే డేవిడ్, జిల్లా కబడ్డీ మాజీ అసోసియేషన్ అధ్యక్షులు గార్లపాటి శేఖర్, శ్రీరాంపురం సర్పంచ్ ఇస్రం నగేష్, పేరూరు సర్పంచ్ సలహాదారుడు నాగరాజు, చింతలపాలెం ఎంపీటీసీ పెద్దమాము కాశయ్య, మాజీ ఎంపీటీసీ గన్నపాక లక్ష్మణ్, మాజీ సర్పంచ్ సలహాదారుడు కొరెపాక మారయ్య, మండల దళిత యువ నాయకులు గురజాల రాంబాబు, పోలే ఇసాక్, తదితరులు పాల్గొన్నారు.

# చిరుమర్తి లింగయ్యని అత్యధిక మెజారిటీతో గెలిపించండి

**–చిరుమర్తిని గెలిపిస్తే మరిన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేకూరతాయి**

**–బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గుత్తా అమిత్ రెడ్డి**

**చిట్యాల, నవంబర్ 28(మనం న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే మరిన్ని కొత్త సంక్షేమ పథకాలు అమలు చేసి పేదలకు లబ్ధి చేకూరుస్తుందన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలోని అన్ని దేవాలయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి బీఆర్ఎస్ నకిరేకల్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని ఆయన ఆపార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. బిఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ఎన్నికల మేనిఫెస్టోలోని అంశాలను ఓటర్లకు వివరించి, ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి చిరుమర్తి లింగయ్యను



మూడోసారి అసెంబ్లీకి పంపించాలని కోరారు. ఈసందర్భంగా మాట్లాడుతూ చిరుమర్తి లింగయ్య గెలుపుతోనే నకిరేకల్ నియోజకవర్గం మరింత ప్రగతి సాధిస్తుందన్నారు. గ్రామంలోని పెద్ద నాయకత్వం మొత్తం ఉరుమడ్లలో సీసీ రోడ్లు, డ్రైనేజీ, పిలాయిపల్లి కాల్వ నుండి గ్రామానికి చెరువులు నింపడం, లింకురోడ్లు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలతో పాటు ప్రతి పేద కుటుంబానికి తమవంతు సహాయ, సహకారాలు అందిస్తూ స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకి చేదోడు వాదోడుగా ఉంటూ ఈ గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు.

అనంతరం మలిదశ తెలంగాణ ఉద్యమ నేత బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు మాజీ ఎంపీటీసీ సభ్యుడు పోలగోని స్వామి గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు సమప్రాధాన్యత ఇస్తూ సంక్షేమపాలన చేయడం వలన రాష్ట్రం నేడు సుభిక్షంగా ఉందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి దేశానికే తెలంగాణ రాష్ట్రాన్నిఆదర్శంగా నిలిపాడన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ ఎంపీటీసీ మర్రి అబ్బయ్య, జన్నపాల శ్రీను, రూపని భిక్షం, రూపని యాదయ్య, పాకాల దినేష్, ఉయ్యాల నరేష్, దుబ్బ గోపాల్, మందుగల కుమార్, బోయ స్వామి, మర్రి యాదయ్య, రొయ్య వెంకయ్య, పల్లపు రామకృష్ణ, పల్లపు లక్ష్మీనరసింహ, వెంకటేష్ , వస్కుల స్వామి, రూపని నరసింహ, నడింపల్లి గోపాల్, మర్రి అశోక్, పల్లపు శివశంకర్, నర్సింహా, వెంకటేష్, మధు, మల్లేష్, గోపాల్ రమేష్, శ్రీను, శ్రీశైలం, ఎల్లయ్య యాదయ్య, నరేష్, మహేష్, పాకాల బచ్చయ్య, అనంతుల శంకరయ్య, యాదయ్య, గుత్తా యువసేన నాయకులు, బీఆర్ఎస్ యూత్ నాయకులు, యువజన నాయకులు తదిరులు పాల్గొన్నారు.

## బలహీనులకు,ఆధిపత్య వర్గాల మధ్య జరిగే ఎన్నికలు:ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ,నవంబర్ 28(మనం న్యూస్):** ఈ నెల 30న కోదాడ నియోజకవర్గంలో జరిగే ఎన్నికలు బలహీనులకు,ఆధిపత్య వర్గాల మధ్య జరిగే ఎన్నికలని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.కోదాడ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోదాడలో బలహీనులకు, ఆధిపత్య



వర్గాలకు మధ్య ఈ ఎన్నికలు జరుగుతున్నాయని ఉత్తమ్ కుమార్ రెడ్డి అక్రమంగా సంపాదించిన డబ్బుతో ప్రజలను అమాయకులను డబ్బు సంచులతో కొనుగోలు చేస్తున్నారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి లు ముకుమ్మ డిగా ఒక బహుజన నాయకుడు పై దాడి చేయడం ఎంతవరకు కరెక్ట్ అన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి రెండు జతల బట్టలు పెట్టుకొని కోదాడకు వచ్చి వేలకోట్లు సంపాదించిండు పబ్బులు, క్లబ్బులు,చేపల చెరువులు,భూ కబ్జాలు,రౌడీయిజం ఇలాంటి ఎన్నో చేసి సంపాదించిన డబ్బుతో ఓటర్లను కొనే ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు.చందర్ రావుకి వందల ఎకరాలు ఎక్కడినుండి వచ్చాయి అన్నారు.ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా కోదాడ అభివృద్ధి పథంలో నడవాలంటే నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజా సంక్షేమామే ధ్యేయంగా పనిచేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని నన్ను ప్రజలు ఆశీర్వదించి గెలిపియాలని అన్నారు.

## ఎన్నికల ప్రచారంలో కుందూరు జయవీర్‌రెడ్డి



**త్రిపురారం నవంబర్ 28మనం న్యూస్:**త్రిపురారం మండలం కామారెడ్డి గూడెం, జి అన్నారం, కంపాలపల్లి, గ్రామం లలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించిన నాగార్జునసాగర్ అభ్యర్థి కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలే అభివృద్ధి ధ్యేయంగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతినెల 2500/ రూపాయలు ఆర్థిక సాయం అందిస్తుంది. కుందూరు జై వీరారెడ్డి అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని డప్పు వాయిద్యాలతో, కోలాట విన్యాసాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జయవీర్ మాట్లాడుతూ నాగార్జున సాగర్ నియోజకవర్గం అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తా అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతినెలా 2500/- ఆర్థిక సహాయం అందిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ నాయకులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పనిచేసే ప్రభుత్వానికి అండగా ఉండాలి



**–వడ్డేపల్లి, గానుగుపల్లికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు 40 మంది బీఆర్ఎస్‌లో చేరిక**

**–పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రైతుబంధు సమితి మండల కన్వీనర్ ఏడు దొడ్ల రవీందర్ రెడ్డి**

**మనం న్యూస్ నాంపల్లి:** ప్రజల సంక్షేమం కొరకు పనిచేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఆశీర్వదించాలని రైతుబంధు సమితి మండల కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి అన్నారు. మంగళవారం వడ్డేపల్లి, గానుగుపల్లి గ్రామాలకు చెందిన 40 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఆయన సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. వారికి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తూ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలని ప్రాణంగా పెట్టి కొట్లాడి సాధించిన తెలంగాణలో ముఖ్యమంత్రిగా



కేసీఆర్ ఉంటేనే మునుగోడు నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఏర్పడిన తర్వాత జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను చూసి ప్రజలందరూ బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉండి బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గానుగుపల్లి సర్పంచ్ కరింగ్ హోలియామ్మ నరసింహ, వడ్డేపల్లి సర్పంచ్ బుష్పాక లీలప్రియ నాగేష్ ,మాల్ మార్కెట్ డైరెక్టర్ కడారి శ్రీశైలం యాదవ్, వడ్డేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బుష్పాక వెంకటేశ్వర్లు , బుష్పాక నాగరాజు, కాటిక కుమార్ , కొత్తగోళ్ల రాజయ్య, నక్కనవోని మల్లేష్ ,కాటిక బిక్షం , కటిక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 18 నెలల పదవి త్యాగం చేసిన:కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

**– వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రజల ప్రభుత్వం**

**– తెలంగాణలో కుటుంబ పాలనను గద్దె దించడమే నా లక్ష్యం**





**మునుగోడు నవంబర్ 28(మనం న్యూస్):** మునుగోడు మండల కేంద్రంలో బుధవారం రోజున స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎన్నికల ప్రచారం మండల నాయకులతో రోడ్ షో లో పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మహిళలు కోలాటాలతో యువకులు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో కెసిఆర్ కుటుంబ పాలనను గద్దె దింపడమే లక్ష్యమని అన్నారు.దళిత బంధు బీసీ బందు అని ప్రజల్ని మోసం చేస్తున్నాడు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఒకసారి గెలిపించుకో వాల్సిన బాధ్యత మన మీదుంది. మీకోసం నా పదవి త్యాగం చేసిన బిజెపికి అమ్ముడుపోయారని బదనాం చేశారు.రాజగోపాల్ రెడ్డి రాజీనామా తోటి 200 గ్రామాలలో పండగ వాతావరణం నెలకొంది చరిత్రలో నిలవాల్సిన మునుగోడు ప్రజలు పొరపాటు వల్ల చరిత్ర సృష్టించ లేకపోయారు తెలంగాణ రాష్ట్రం వచ్చింది ప్రజల కోసం.కెసిఆర్ కుటుంబం కోసం కాదు. మునుగోడు ప్రజల్ని గుండెల్లో పెట్టుకొని చూసుకునే బాధ్యత రాజ్ గోపాల్ రెడ్డిది... భూములు కొట్టేసే వ్యక్తి కావాలా భూములు కాపాడే వ్యక్తి కావాలా. కాంగ్రెస్ సునామీలో కెసిఆర్ బీఆర్ఎస్ కొట్టుకుపోయి 90 స్థానాలతో ప్రభుత్వం ఏర్పాటు చేసుకోబోతున్నాం. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం ఆరు గ్యారంటీ పథకాలను ప్రవేశపెట్టింది. ఈ పథకాలతో పేద ప్రజలకు లబ్ధి చేకూరుతుంది. ఈ కార్యక్రమంలో. సిపిఐ కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్ల వెంకట్ రెడ్డి, పిసిసి జనరల్ సెక్రెటరీ పున్న కైలాసనేత, జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, జడ్పిటిసి నారబోయిన రవి స్వరూప రాణి ముదిరాజ్, డీసిసిబి డైరెక్టర్ కుంభ శ్రీనివాస్ రెడ్డి, సంకీర్త్ రెడ్డీ, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**– ఇందిరమ్మ రాజ్యం వస్తేనే మైనార్టీల అభివృద్ధి**

**– కెసిఆర్‌ను ఇంటికి సాగనంపాల్సిన సమయం ఆసన్నమైంది**

**–రాజ్యసభ సభ్యుడు:ఇమ్రాన్ ప్రతాప్ ఘురి**

**– నన్ను గెలిపించండి అబివృద్ధి చేసి చూపిస్త:కోమటిరెడ్డి వెంకటరెడ్డి.**



**నల్గొండ– నవంబర్ 27 మనం ప్రతినిధి:** నల్లగొండ జిల్లా కేంద్రంలో ఎస్ ఆర్ గార్డెన్స్‌లో మైనార్టీ నాయకులు, మైనార్టీలు పెద్ద ఎత్తున సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డిని గెలిపించాలని తీర్మానం చేశారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్త అని అన్నారు.ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు ఇమ్రాన్ ప్రతాప్ ఘురి మాట్లాడుతూ 10 సంవత్సరాల నుండి తెలంగాణ ని మోసం చేస్తూ వస్తున్నారు అన్నారు.ఈ సారి అవకాశంని కాంగ్రెస్ పార్టీకి ఇవ్వాలి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ బీజేపీ పార్టీ రెండు ఒక్కటే అన్నారు. కేసీఆర్‌కి గుడ్ బై చెప్పే సమయం వచ్చింది అని ప్రజలు అందరూ కాంగ్రెస్ రాక కోసం ఎదురు చూస్తున్నారు నల్లగొండలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి భారీ మెజారిటీ ఇవ్వాలి అని దేశం మొత్తం లో ఈడీ రైడ్స్ అయ్యాయి కానీ కేసీఆర్ కుటుంబం మీద ఎలాంటి రైడ్స్ జరుగలెదు అంటే అర్థం చేసుకోవచ్చు బీజేపీ అలాగే బిఆర్ఎస్ ఒక్కటే అని రాహుల్ గాంధి తెలంగాణా లో 4 వేల కిలోమీటర్ల యాత్ర చేశారు ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు.మైనార్టీల సంక్షేమం అడమరిచిన కేసీఆర్ ప్రభుత్వం ను గద్దె దించాలి అని కాంగ్రెస్ పార్టీ మైనార్టీల సంక్షేమం కోసం 4వేల కోట్ల రూపాయల ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు అలాగే ఓబీసీ ల సంక్షేమం దళితుల సంక్షేమం కోసం ఆలోచన చేసాము అందరికి ఆరు గ్యారెంటీలు అందిస్తాం అన్నారు.బై బై కేసీఆర్ అంటూ ఒక పాట ని కూడా పాడారు.ఈ కార్యక్రమంలో పిసీసీ ఆధ్యక్షులు వికర్ రసూల్,కాన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# భువనగిరి కోటపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తా

**– కుంభం అనిల్ కుమార్ రెడ్డి**







**వలిగొండ, నవంబర్ 28 (మనం న్యూస్):** భువనగిరి కోటపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తానని భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రచారంలో చివరి రోజు అయిన మంగళవారం పట్టణ కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి కార్నర్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అటు రాష్ట్రంలో ఇటు భువనగిరిలో గెలుపొందడం ఖాయమని స్థానికుడిగా తనకు భువనగిరి నియోజకవర్గం ప్రజలు అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని తెలియజేస్తూ ఆరు గ్యారెంటీ పథకాలు అమలుకై బాండ్ పేపర్ పై సంతకం చేయడం జరిగింది. 30న నిర్వహించే పోలింగ్ లో చేయి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# హెూటల్స్ మరియు బేకరీలపై ఆకస్మిక దాడులు



**భువనగిరి, నవంబర్ 28 (మనం న్యూస్):** భువనగిరి పట్టణంలోని పలు హెూటల్స్ మరియు బేకరీల పై ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డాక్టర్ ఎం సుమన్ కళ్యాణ్ మరియు ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతిలు మంగళవారం ఆకస్మికంగా దాడులు జరిపారు. హెూటల్స్ అపరిశుభ్రత గమనించి శుభ్రంగా ఉంచాలని లేనిచో చట్టపరమైన చర్యలు తప్పవని హేచ్చరించారు. వారి వారి దగ్గర నుంచి శాంపిల్స్ సేకరించి హైదరాబాదులోని టెస్టింగ్ ల్యాబ్‌కు పంపించారు. సేకరించిన ఆహార శాంపుల్స్ కల్తీ అని తేలినట్లయితే దాని ఆధారంగా చట్టపరమైన చర్యలు ఉంటాయని, ప్రజలకు అందించే ఆహారపదార్థాలు కల్తీ లేకుండా ఆరోగ్యకరంగా ఉండాలని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్స్ హేచ్చరించారు ఇందులో హెచ్ఈఓ ఇస్తారి, శివ, బక్కమ్మ పాల్గొన్నారు.

# అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన నల్లవెల్లి



**చింతపల్లి నవంబర్ 28 (మనం న్యూస్):** రంగారెడ్డి జిల్లా యాచారం మండలం నల్లవెల్లి గ్రామానికి చెందిన మాదరగొని శ్రీరామ్ గౌడ్ (గంట స్వామీ) స్వగృహం లో మంగళవారం ఘనంగా శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజ, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పూజ, శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి పంచామృత అభిషేకం, అష్టోత్తర శతనామావళి పూజలు నిర్వహించారు. తాంత్రిక విధానంతో 18 మెట్ల పై తమలపాకులు ఏర్పాటుచేసి మహా పడి వెలగించారు. దీంతో గ్రామంలో ఓం శ్రీ స్వామియే శరణమయ్యప్ప అనే నామస్మరణతో మారుమోగింది. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదం తో పాటు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. బీరెల్లి మహేందర్ గురు స్వామి ఆధ్వర్యంలో తబలా వాయించారు.ఈ కార్యక్రమంలో గురు స్వాములు జగదీశ్వర చారి, వైద్యుల ప్రవీణ్ కుమార్ శర్మ, మట్ట యాదయ్య గౌడ్, సురేష్, యాదయ్య, మాలదరించిన అయ్యప్ప స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వరనగర్ (మాల్)లో ముమ్మరంగా కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రచారం



**చింతపల్లి నవంబర్28(మనం న్యూస్):** సిపిఐ, తెదేపా బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ గెలుపును ఆకాంక్షిస్తూ చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్ (మాల్)లో 12వ వార్డులో వార్డు సభ్యురాలు మహమ్మద్ రఫీయా , కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి ఆధ్వర్యంలో మంళవారం ఇంటింటి ప్రచారం ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను వివరిస్తూ ప్రజాక్షేత్రంలో ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల్లో ఈసారి కెసిఆర్ కు ఓటు వేస్తే గ్రామాలలో ఉండే భూములన్నీ కబ్జాలు చేసి ప్రజలను అయోమయ స్థితిలో తీసుకెళ్లే ప్రయత్నం ఉంటుందన్నారు. కుటుంబ పరిపాలనకు చరమగీతం వాడాల్సిన సమయం ఆసన్నమైందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు సకాలంలో అందించడం జరిగిందన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో కేవలం అధికార పార్టీ వారికే సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం జరిగిందని ఎద్దేవా చేశారు. నేనావత్ బాలునాయక్ అత్యధిక మెజార్టీతో గెలిపించి రామరాజ్యం తీసుకొచ్చేందుకు అందరూ కృషి చేయాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తే ప్రస్తుతం బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారాలు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి.అన్వర్, జైపాల్, మునగాల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకులు ఆర్థిక సహాయం అందజేత



**మునుగోడు నవంబర్ 28( మనం న్యూస్):** మునుగోడు మండలంలోని రావిగూడెం గ్రామానికి చెందిన రూపని వెంకన్న ఆరోగ్య పరిస్థితి బాగలేనందున విషయం తెలుసుకున్న బిజెపి గ్రామశాఖ అధ్యక్షులు వరికుప్పల విజయ్ కుమార్ ఎమ్మెల్యే అభ్యర్థి చలమల కృష్ణారెడ్డికి విషయం తెలియపరిచారు. వెంటనే ఆర్థిక సహాయం కింద 10,000 రూపాయలు అందించారు. బుదవారం రోజున బిజెపి నాయకులు,యువకులు, కార్యకర్తలు కుటుంబాని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో. గ్రామశాఖ అధ్యక్షులు.వరికుప్పాల విజయకుమార్, ఉపాధ్యక్షులు గుర్రం సైదులు, సీనియర్ నాయకులు గుర్రం లింగయ్య, గుర్రం జానీ, గుర్రం మల్లేష్, గుర్రం కృష్ణ, గుర్రం రాజు, గుర్రం వెంకటేష్, వరికుప్పల రామచంద్రం, దోటీ యాదయ్య, శివరాత్రి శ్రీకాంత్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపుకై బిఆర్ఎస్ శ్రేణుల బైక్ ర్యాలీ



**వలిగొండ, నవంబర్ 28 (మనంన్యూస్):** భువనగిరి నియోజక వర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపుకై బిఆర్ఎస్ శ్రేణులు మండల కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భువనగిరిలో ముచ్చటగా మూడోసారి గెలిచేది బిఆర్ఎస్ పార్టీ అని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి హ్యాట్రిక్ సాధించడం ఖాయమని వారన్నారు. ఈనెల 30న నిర్వహించే పోలింగ్ లో కారు గుర్తుకు ఓటు వేసి పైళ్ల శేఖర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మూడు పార్టీలు ఒకే తాను ముక్కలు

**– పైసా ఖర్చు పెట్టకుండా పోటీ చేసే దమ్ముందా**

**– విశారదన్ మహరాజ్**





**వలిగొండ, నవంబర్ 28 (మనం న్యూస్):** బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ మూడు పార్టీలు ఒకే తాను ముక్కలని, వారికి పైసా ఖర్చు పెట్టకుండా పోటీ చేసే దమ్ముందా అని ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహరాజ్ అన్నారు. మంగళవారం వలిగొండ పట్టణ కేంద్రంలో ధర్మ సమాజ పార్టీ భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నల్ల నరేందర్ గెలుపు కోసం నిర్వహించిన కార్నర్ సమావేశంలో విశారదన్ మహరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ, బిఆర్ఎస్, కాంగ్రెస్ అంతర్గతంగా ఒకటేనని తెలంగాణ ఎన్నికలు అగ్రకులాలకు చెందిన రెడ్ల రాజులది, వెలమ రాజులదని అన్నారు. తెలంగాణలో 90 శాతం ఉన్న బీసీ, ఎస్టీ, ఎస్సీలు ఏకమై 10 శాతం ఉన్న రెడ్డి రాజ్యాన్ని బొంద పెట్టాలని ఆయన అన్నారు. ఈనెల 30న నిర్వహించే పోలింగ్ లో నల్ల నరేందర్ టార్చ్ లైట్ కు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

## బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం





**మునుగోడు నవంబర్ 28(మనం న్యూస్):** మునుగోడు మండలంలోని రావిగూడెం గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు వాడ వాడ తిరుగుతూ ఇంటింటా ప్రచారం చేశారు ప్రజలకు బీఆర్ఎస్ మేనిఫెస్టో గురించి తెలిపారు. నవంబర్ 30న జరిగే ఎన్నికలో ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కారు గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుర్రం అంజయ్య, వార్డ్ మెంబర్ ఉడుత శ్రీశైలం, గుర్రం రాజు, గుర్రం జానీ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలి

**నకిరేకల్, నవంబర్ 28,(మనంన్యూస్):** నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం క్యాంప్ కార్యాలయం నందు ప్రెస్ మీట్ నిర్వహించి, బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ సందర్భంగా వేముల మాట్లాడుతూ... ఎన్నికల ప్రచారం నేటి తో ముగిసింది. ఇన్ని రోజులు పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు. నవంబర్ 30 నాడు జరిగే ఎన్నికల వరకు ఇదే ఉత్సాహంతో చెయ్యి గుర్తుకు ఓటు వేసి, అత్యధిక మెజారిటీ తో తనను గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అనేక రకాల అసత్యాలు ప్రచారాలు చేశారు. ఈ అసత్యాల గురించి మేము ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ ఎన్నికలు అమ్ముడుపోయిన వ్యక్తికి- నకిరేకల్ ఆత్మగౌరవం ప్రజలు జరుగుతున్న ఎన్నికలు అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సోనియా గాంధీ ప్రకటించిన 06 గ్యారంటీ స్కీమ్ లను ప్రజలకు అందిస్తామన్నారు. బిఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డులు, పింఛన్లు లేవు, పరీక్షలు వాయిదా వేస్తున్న ఈ ప్రభుత్వంనికి నిరుద్యోగులు, విద్యార్థులు



తగ్గిన బుద్ధి చెప్పాలి అన్నారు. ఎన్నికలలో గెలవడం కష్టమని తెలిసి ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తున్నారు అని ఆరోపించారు. అయిటిపాముల లిఫ్ట్ ను మంజూరు చేశాం అని, 2018 లో అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ తన నోటితోనే నకిరేకల్ నియోజకవర్గ ప్రజల సాక్షిగా మాట్లాడిన విషయాన్ని గుర్తుచేశారు. అభివృద్ధి కోసమే పార్టీ మరిన వ్యక్తి 5 సంవత్సరాలో ఎందుకు ప్రారంభించలేదో నియోజకవర్గ ప్రజలకు సమాదానం చెప్పాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని 15 సంవత్సరాలు కాపాడిన కోమటిరెడ్డి బ్రదర్స్ పైన విమర్శలు చేస్తున్న ఇలాంటి వ్యక్తికి తగ్గిన బుద్ధి చెప్పాలి కోరారు. రాష్ట్రంలో డిసెంబర్ 03 తారీఖున ఇందిరమ్మ రాజ్యం రావబోతుంది అని, డిసెంబర్ 09 నాడు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ప్రమాణం చేయబోతున్నారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఈ నియెజకవర్గంలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తాం అని, మమ్మల్ని సంపుకుంటారో, సాదుకుంటారో మీ ఇష్టం అని అన్నారు. నవంబర్ 30 నాడు జరిగే ఎన్నికల్లో ఈవీఎం మెషిన్ లో 05వ నంబర్ పైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవిందర్, బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో మెంబర్ చామల శ్రీనివాస్, నకిరేకల్ యం.పి.పి బచ్చుపల్లి శ్రీదేవి-గంగాధర్, స్థానిక కౌన్సిలర్లు, వివిధ మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణ సంక్షేమ పథకాలే బిఆర్ఎస్‌ను తిరిగి అధికారంలోకి తీసుకువస్తాయి...

**– పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ అభిమానుల భారీ బైక్ ర్యాలీ...**





**భువనగిరి, నవంబర్ 28 (మనం న్యూస్):** భువనగిరి పట్టణంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ళ శేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు సందర్భంగా భువనగిరి పట్టణ కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ ఎన్నారై కేటీఆర్ అభిమాన సంఘం అధ్యక్షుడు కొలను ప్రవీణ్ రెడ్డి, భువనగిరి ప్రముఖ న్యాయవాది ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైల శేఖర్ రెడ్డి గెలుపు కాంక్షిస్తూ ఎస్ఎల్ఎన్ఎస్ డిగ్రీ కళాశాల నుండి భువనగిరి చెరువు కట్ట వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీకి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే అభ్యర్థి పైల శేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ర్యాలీలో పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీని తిరిగి మూడోసారి అధికారంలోకి తీసుకొస్తాయని వారు అన్నారు. 30 వ తారీఖున జరిగే ఎన్నికలలో కారు గుర్తుపై ఓటు వేసి రాష్ట్రంలో కేసీఆర్ ని 3వ సారి ముఖ్యమంత్రిగా మరియు భువనగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని మూడోసారి గెలిపించాలని చింతల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోనపురి కవిత , పిఎసిఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి, భువనగిరి మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, బోనగిరి పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ కౌన్సిలర్లు భగత్, వేణుగోపాల్, కోళ్ల గంగాధర్, జిల్లా నాయకులు కుతాడి సురేష్, వాల్లపు విజయ్, పెంట నితీష్, ఎలిమినేటి మహేందర్ రెడ్డి, గోర్ల అఖిల్, గోర్ల నాని, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అభివృద్ధి కొనసాగాలంటే...కారు గుర్తుకే ఓటు వేయాలి

**చండూరు -నవంబర్ 28( మనం న్యూస్):** నియోజకవర్గంలో ప్రారంభించిన అభివృద్ధి పనులు కొనసాగాలంటే మరొకసారి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని మునుగోడు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం చండూరలో ఏర్పాటు చేసిన రోడ్డు షోలో ఆయన మాట్లాడారు. అభివృద్ధిలో 2018కి ముందు నియోజకవర్గం ఎట్లుండే ఇప్పుడు ఎట్లుందో ప్రజలు ఆలోచించాలని కోరారు. అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నానని తెలిపారు. మీరిచ్చే తీర్పు పైనే ఈ ప్రాంత అభివృద్ధి ఆధారపడిందని ఆలోచించి తీర్పు ఇవ్వాలని కోరారు. ఉపఎన్నిక తర్వాత నియోజకవర్గం లో రూ.570 కోట్లు, చండూరు మున్సిపాలిటికి రూ. 40 కోట్ల నిధులు తెచ్చి అభివృద్ధి పనులు ప్రారంభించామన్నారు. ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చండూరు ప్రజల రెవిన్యూ డివిజన్ కలను నెరవేర్చిన ఘనత బీఆర్ఎస్‌కు దక్కుతుందన్నారు. మళ్ళీ గెలిపిస్తే చండూరులో 30 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి సాగు నీరు అందిస్తామని అన్నారు. బీఆర్ఎస్ గెలిస్తేనే సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతాయని గుర్తు చేశారు. కేసీఆర్



భరోసా కింద మహిళా వేదికలు నిర్మిస్తామని, పావలా వడ్డీ రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. చండూరును కేటీఆర్ దత్తత తీసుకున్నందున అభివృద్ధి పనులు కొనసాగు తాయన్నారు. వివిధ కుల సంఘాలకు ప్రభుత్వ నిధులతో దేవాలయాలు నిర్మించటా నికి కృషి చేస్తానని తెలిపారు. ఈ ఎన్నికల్లో ప్రజలు రిస్క్ తీసుకోవద్దని, కారు గుర్తుకే ఓటేయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి, ఎంపీపీ పల్లె కల్యాణి రవి కుమార్ , మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, కౌన్సిలర్లు కోడి వెంకన్న, మంచు కొండ కీర్తి సంజయ్, అన్నెపర్తి శేఖర్, కొంరెడ్డి యాదయ్య, బొమ్మరబోయిన వెంక న్న, బూతరాజు దశరథ, బోయపల్లి రాజు, పెండం ధనంజయ తదితరులు పాల్గొన్నారు.

## కుసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపె లక్ష్యంగా పనిచేస్తా: వర్కాల అంబెడ్కర్



**చండూరు నవంబర్ 28 ( మనం న్యూస్):** మునుగోడు నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలిపే లక్ష్యంగా పనిచేస్తానని చండూరు మండలం బొడంగిపర్తి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువజన నాయకులు వర్కాల అంబేద్కర్ అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కెసిఆర్ తీసుకున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల ప్రభుత్వంమని, కేవలం బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు. మునుగోడులో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి బారి మెజార్టీతో గెలిపించాలని, దేశంలోనే ఎక్కడ లేని విధంగా రైతులకు 24 గంటల కరెంటు ఇస్తున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంమన్నారు. పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే కేసిఆర్ లక్ష్యంమని, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, మిషన్ భగీరథ నీళ్లు, హరితహారం, మిషన్ కాకతీయ, ఆసరా పింఛన్లు, రైతు బీమా, రైతు బంధు, లాంటి పథకాలు దేశానికే ఆదర్శం మని బిఆర్ఎస్ యువజన నాయకులు వర్కాల అంబెడ్కర్.

7 మనం | Follow : @Manam news | బుధవారం నల్లగొండ 29 / 11 / 2023 | www.manamnews.com epaper.manamnews.com | నల్లగొండ

# మిర్యాలగూడను జిల్లా చేసి మీ రుణం తీర్చుకుంట..!

**-మరొక్కసారి గెలిపించండి..!**

**-బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు**

**-రాజీవ్ చౌక్ వరకు భారీగా మహిళ ర్యాలీ..!**





**మిర్యాలగూడ నవంబర్ 28 (మనం న్యూస్):** సీఎం కేసీఆర్ నాయకత్వంలో గడిచిన పదేళ్లలో మిర్యాలగూడ నియోజకవర్గానికి సుమారు రూ. 3 వేల కోట్ల నిధులు తెచ్చి సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేశామని మిర్యాలగూడను జిల్లాను చేసి ఇక్కడి ప్రజల రుణం తీర్చుకుంటామని బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు అన్నారు. మంగళవారం పట్టణంలోని హనుమాన్ పేట ఫ్లైఓవర్ నుంచి రాజీవ్ చౌక్ వరకు బీఆర్ఎస్ మహిళ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి అన్ని వార్డుల నుంచి మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. రోడ్డంతా గులాబీ జెండాలను పట్టుకున్న మహిళలతో కిక్కిరిసి పోయింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్ల పాలెం వద్ద యాదాద్రి థర్మల్ విద్యుత్ పవర్ ప్లాంట్ నిర్మాణంలో ఉందని, ఈ ప్రాజెక్ట్ దేశంలోనే రెండవ అతి పెద్దదన్నారు. సుమారు 25 వేల మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. కాంగ్రెస్ నాయకులు చెబుతున్న మూడు గంటలు కరెంటు కావాల్న..? కేసీఆర్ ఇస్తున్న 24 గంటలు కరెంటు కావాల్నా.. ఆలోచించాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు.దామరచర్ల మండలంలో మరో రెండు పెద్ద కంపెనీలు రానున్నయన్నారు. క్వార్టర్లలో నివాసముంటున్న వారికి సొంతం చేయిస్తామన్నారు. బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోలోని అన్ని పథకాలుఅమలు చేయడానికి సీఎం కేసీఆర్ ను బలపరిచే విధంగా కారు గుర్తుకు ఓటేసి తనను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ర్యాలీని సక్సెస్ చేసిన మహిళలకు కృత్ఞజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, బీఆర్ఎస్ యువనేత నల్లమోతు సిద్దార్థ, రాష్ట్ర నాయకులు అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ కుర్రవిష్ణు, మున్సిపల్ మాజీ మున్సిపల్ చైర్పర్సన్ కౌన్సిలర్ తిరునగరు నాగలక్ష్మి, ఎంపీపీ నూకల సరళహనుమంతరెడ్డి, నల్లమోతు జయ, సాధినేని స్రవంతి, మాజీ కౌన్సిలర్ అన్నభీమోజు, స్రవంతి నాగార్జునాచారి, దినేష్, రాయపూడి భవాని ఉన్నారు.

# ఐదుగురు సీఎంల వద్ద పనిచేశా..!

**- నియోజవర్గ అభివృద్ధికి కృషి చేస్తా..!**

**- ప్రచారంలో సిపిఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి**



**మిర్యాలగూడ నవంబర్ 28 (మనం న్యూస్):** మూడుసార్లు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఐదుగురు సీఎంల వద్ద పనిచేశానని తనకు రాజకీయ అనుభవం ఉన్నదని ఈసారి ఎన్నికల్లో గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని సిపిఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొత్తగూడెం, కిష్టాపురం పట్టణంలోని మెయిన్ బజార్ ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1994లో 2004లో 2009లో ఎమ్మెల్యేగా పని చేశారని ఎన్టీ రామారావు, చంద్రబాబు నాయుడు, వైయస్ రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వాలలో తన ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేసినట్టు తెలిపారు. తన హయాంలోనే ఫ్లై ఓవర్ బ్రిడ్జి, రవీంద్ర భారతి, సుందరయ్య పార్కు, బోటింగ్, ఈఎస్ఐ ఆస్పత్రి, అధునాతన గ్రంథాలయం, ఆలగడప, భీమారం బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టినట్టు తెలిపారు. దామరచర్ల మండలంలో అనేక లిఫ్ట్ ఇరిగేషన్లు మంజూరు చేయించినట్లు చెప్పారు. తన హయములోనే అత్యధికంగా సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించానని గుర్తు చేశారు. తనను గెలిపిస్తే అసెంబ్లీలో ముందు సీట్లో కూర్చొని ప్రజా సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తానన్నారు. ప్రభుత్వంపై కొట్లాడి నియోజవర్గానికి అధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానన్నారు. అన్ని రంగాల్లో తనకు పూర్తి అవగాహన ఉందని మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నత అధికారులతో సత్సంబంధాలు ఉన్నాయని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం అసెంబ్లీ వేదికగా పోరాడే అవకాశం కల్పించాలని కోరారు. తనను గెలిపిస్తే మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజల గౌరవాన్ని నిలబెడతానని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు వీరపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, భావండ్ల పాండు, పరశురాములు, మంగారెడ్డి వరలక్ష్మి పాల్గొన్నారు.

## మనుషుల అక్రమ రవాణాపై రెండు రోజుల శిక్షణ



**నాగార్జునసాగర్ నవంబర్ 28 మనం న్యూస్:** మనుషుల అక్రమ రవాణా ప్రమాదాలు దాని నివారణ చర్యలపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఎంజెపిటిబిసి డిగ్రీ జూనియర్ కళాశాల పాఠశాల లలో రెండు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ, హైదరాబాద్. పద్మ శ్రీ డా. సునీత కృష్ణన్ ఎంజెపిటిబిసి జూనియర్ కళాశాల మరియు పాఠశాల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవీంద్రచారీ మరియు రజినీకాంత్ సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రజ్వల సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్: కె బాలరామకృష్ణ, తెలంగాణ ఆంధ్రప్రదేశ్ మాట్లాడుతూ ఈ అక్రమ రవాణా అనేది ప్రపంచం లోనే అతి పెద్ద నేరంగా ఉంది, ప్రతి రోజు ఎంతో మంది అమ్మాయిలు మహిళలు దీనికి గురి అవుతున్నారు. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ సీనియర్ కోఆర్డినేటర్స్:చంద్రయ్య మరియు సురేష్ కుమార్ మాట్లాడుతూ ఈ అక్రమ రవాణాకు మరియు లైంగిక వ్యాపారానికి వ్యతిరేకంగా ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ గత 28 సంవత్సరాలుగా పద్మ శ్రీ డా. సునీత కృష్ణన్ ఆధ్వర్యంలో సంబంధిత మహిళా శిషు సంక్షేమ శాఖ, పోలీస్, విద్యా శాఖ, న్యాయ శాఖల సమన్వయముతో ఇప్పటి వరకు 28200 మంది అమ్మాయిలను మహిళలను కాపాడి వారికీ పునరావాసం కల్పించడం జరిగింది. అక్కడ వారు చాలా దుర్భర స్థితిలో చనిపోతున్నారు. ఈ శిక్షణలో విద్యార్థులకు లఘు చిత్రల ద్వారా అవగాహనా కల్పించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రజ్వల అసిస్టెంట్ కోఆర్డినేటర్ ,శ్రావ్యశృతి ,శివ, అనిల్ మరియు ఫ్యాకల్టీ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**మనం మోత్కూర్** : బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం మోత్కూరులో మహాత్మ జ్యోతిరావు పూలే 133వ,వర్ధంతి సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ 18వ, శతాబ్దంలోనే బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం శ్రమించారన్నారు.పూలే తన సతీమణి సావిత్రిభాయి పూలేకు సావిత్రి విద్యను నేర్పించి...ఆమె ధ్వారానే మహిళలు, అంటరానితానికి, వివక్ష కు గురికాకుండా ఓ 1848 సం.లో మహిళ చైతన్యానికి ఓ పాఠశాల నెలకొల్పి మహిళలకు, పేదవర్గాలకు కృస్గి చేసిన ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు దొంతోజు నవీన్, అలకుంట్ల రవి ,చిలుకమర్రి బాబు చారి, కె యుగేందర్, పవన్ నాగప్ప. కిరణ్, నర్సింహ్మ పాల్గొన్నారు.

## భువనగిరి పట్టణంలో విస్తృతంగా సాగిన కుంభం అనిల్ ఎన్నికల ప్రచారం



**భువనగిరి ప్రతినిధి, నవంబర్ 28 (మనం న్యూస్):**భువనగిరి నియోజ కవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి పట్టణంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అర్బన్ కాలనిలోని 1,5,16,17 వార్డుల్లో ప్రతీ ఇంటికి వెళ్తు ఆరు గ్యారంటీలను వివరించి వారి అమూల్య మైన ఓటుని కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై వేయాలని కోరారు. అనంతరం పట్టణంలోని ప్రధాన రోడ్డుగుండా ప్రజలని కలిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరుతూ వినాయక చౌరస్తా వరకు చేరుకున్నారు. ఎంబీసీ జిల్లా అధ్యక్షులు కొత్త బాలరాజు కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ లోకి చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్, టీపీసీసీ డెలిగేట్ తంగెల్లపల్లి రవికు మార్, పట్టణ ప్రజా ప్రతినిధులు, వార్డు ముఖ్య నాయకులు, మహిళా విభాగం సభ్యులు, అనుబంధ సంఘాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తనను ఆశీర్వదించండి





**మనం మోత్కూర్ :** రాబోయే ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేల్ కోరారు ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో రోడ్ షో నిర్వహించారు ముందుగా శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు భారీ ర్యాలీతో అంబేద్కర్ చౌరస్తా వద్దకు చేరుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ నవంబర్ 30 తారీఖున చేయి గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని తుంగతుర్తి లో భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని అన్నారు కాంగ్రెస్ పార్టీ తనకు టికెట్ ఇచ్చిందని ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటానని అన్నారు ప్రజలు ఆలోచించి కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి తన గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, సిపిఐ చెడె చంద్రయ్య, పట్టణ అధ్యక్షులు గుండెగోని రామచంద్రు, మండల మాజీ అధ్యక్షుడు పైళ్ళ సోమిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లు లక్ష్మిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి



**గరిడేపల్లి,నవంబర్28,మనంన్యూస్:** గరిడేపల్లి మండల కేంద్రంలోని హుజూర్నగర్ నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి మల్లు లక్ష్మిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గ్రామంలో వరి నాటు వేస్తున్న వ్యవసాయ కూలీలు వద్దకు పోయి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ మాట్లాడుతూ అవినీతికార కాంగ్రెసును అవకాశవాద బి ఆర్ఎస్ పార్టీలను ఓడించి ప్రజల కోసం పనిచేసే మల్లు లక్ష్మి ని గెలిపించాలని కోరారు పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజల ఆశలు ఆకాంక్షలు నేటికీ నెరవేరలేదని వారు విమర్శించారు గడిచిన 10 సంవత్సరాల కాలంలో యువతకు ఉద్యోగాలు దళితులకు మూడు ఎకరాల భూమి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నేతి బీరకాయ లో నెయ్యి చందంగా ఉందన్నారు ఇప్పటికైనా ప్రజలు కమ్యూనిస్టులు గెలిపించి రాష్ట్ర భవిష్యత్తుకు బాటలు వేయాలని వారు కోరారు విద్యా ఉద్యోగం ఉపాధిలో అన్ని రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వారు దర్శించారు పేదలు దళితులు గిరిజనులు బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడే మల్లు లక్ష్మీని గెలిపించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో హుసేను సాలమ్మ ఫాతిమా మరియమ్మ నాగమణి సైదమ్మ వెంకటమ్మ పాల్గొన్నారు.